# బతుకమ్మ

4 ఫిబ్రవరి 2024


## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



కె.ఫార్ములా.. నూన్-చీ!

కవిత్వం చదివితే భావుకత పెరుగుతుంది. కథలు చదివితే సమాజం అర్థం అవుతుంది. కావ్యాలు చదివితే పదకోశం సొంతం అవుతుంది. అదే, మనుషుల్ని చదివితే.. జీవితం మీదే అవుతుంది. బంధాలు బలపడతాయి.

8

6



నయా మాల్

15



సైరా.. స్కైడెక్!

16 కథ..

24 జాయ సేనాపతి..



కార్వాన్ కబుర్లు

13


ఆత్మీయ వాక్యం

## ఎంపిక మనదే!




ఒక పులి మంచిపులిగా గాని, చెడ్డపులిగా గాని మారాలని అనుకోదు. అది అచ్చంగా పులిగానే బతుకుతుంది. పులిగానే చస్తుంది. అంతే! మరి మనిషి? అంతర్గత చైతన్యాన్ని 'ఎరుక' లేదా 'తెలివి' లేదా 'వివేచన' ద్వారా గుర్తించి ఆ వైపు పురోగమించాలి. అలా గుర్తించలేని స్థితిలో ఉన్నప్పుడు అధఃపాతాళంలో కూరుకుపోతాడు. ఈ రెండు భిన్న ధ్రువాల మధ్య ఏవైపు పురోగమించాలో నిర్ణయించుకునే పరిపూర్ణ స్వేచ్ఛ మనిషికి ఉంది.

సాహసంతో వ్యవహరించి, అవకాశాలను అందిపుచ్చుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే.. విజయం. అవరోధాలకు భయపడి, ప్రలోభాలకు లోబడితే నిర్వ్యాపారత, అచేతనత్వం. దానితో గమ్యం, గమనం లేని స్థితిలో బతుకు బండి లాగించడం. అంతిమ ఫలితం ..అపజయం. ఇందులో తనకేది కావాలో తనే నిర్ణయించుకోవాలి. మనం మంచిగా ఉండాలో, చెడుగా బతకాలో.. దయ్యమే అవుతామో, దేవుడిగా పూజలందుకుంటామో.. అనేది స్వేచ్ఛ మనకిచ్చే ఓ తిరుగులేని అవకాశం.

సమస్యలు ఎదురైన వేళ భయపడి తప్పుకొనేవారు కొందరు. సమస్యలను సాదరంగా ఆహ్వానించి, ధైర్యంగా ఎదుర్కొని ఘనవిజయం సాధించి ఆనందించేవారు మరికొందరు. ఈ రెండు వర్గాల మధ్య తేడా ఒకటే. ఎదురైన సమస్య ఓ 'ప్రాబ్లం' అనే భావనలో మొదటి వర్గం ఉంటే, ప్రతీ సమస్య మరిన్ని అవకాశాలను ముందుకు తెస్తుందనే భావనలో రెండో వర్గం ఉంటుంది. మొదటి వర్గం సమస్యకు 'రియాక్ట్' అయితే, రెండో వర్గం సమస్యలకు 'రెస్పాండ్' అవుతుంది. అంతే తేడా.

మన స్థాయి ఏదైనా.. అంతకన్నా ఉన్నత స్థానానికి చేరుకోవడం... ఆ స్థాయినీ అధిగమించి పరిణతి సాధించడం సంభవమే. నిరంతర తపన, పట్టుదల, కష్టనష్టాలను భరించగలిగే మానసిక సంసిద్ధత, ఇంతకుముందు సాధించిన విజయాలతో లభించే స్ఫూర్తి... ఆ స్ఫూర్తితో కలిగిన ప్రేరణ వల్ల సమకూరిన అనుభవాలు... ఆ అనుభవాల ప్రాతిపదికగా లభించిన మరిన్ని విజయాలు.. వాటితో పొందిన తృప్తి.. ఆ సంతృప్తితో మరో ఉన్నతమైన లక్ష్య నిర్దేశన..
ఇలా... ఇలా... ముందుకు సాగి జీవితం సఫలం చేసుకోవాలని భారతీయ విజ్ఞానశాస్త్రం ప్రబోధిస్తున్నది.

**-పాలకుర్తి రామమూర్తి**
**('ఉత్పాదనా సామర్థ్యంతో జీవించడం ఒక కళ' నుంచి)**




ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా
**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్ నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com